సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# శ్రీ సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 336 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | ఆదివారం 08-02-2026


## తప్పు చేసి దొరికిపోయి.. డిఫెన్స్‌లో చంద్రబాబు, పవన్



- కూటమి భాగస్వామ్య పార్టీలతో కలిసి చంద్రబాబు.. వైఎస్ జగన్‌పై విష ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి.
- లడ్డూలో కల్తీ జరగలేదని కేంద్ర దర్యాప్తు సంస్థలే చెప్పాయి. పవన్ కల్యాణ్ పదే పదే చెప్పిన అబద్ధమే చెబుతున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.

కూటమి భాగస్వామ్య పార్టీలతో కలిసి చంద్రబాబు.. వైఎస్ జగన్‌పై విష ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి. లడ్డూలో కల్తీ జరగలేదని కేంద్ర దర్యాప్తు సంస్థలే చెప్పాయి. పవన్ కల్యాణ్ పదే పదే చెప్పిన అబద్ధమే చెబుతున్నారు **మిగతా 2లో**

మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర శివాజీతో భేటీ అయిన మంత్రి నారా లోకేశ్

టీడీపీ కేంద్ర కార్యాలయానికి శివాజీని ప్రత్యేకంగా ఆహ్వానించిన లోకేశ్

రాజకీయాలు, విలువలు, పార్టీ బలోపేతం వంటి అంశాలపై సుదీర్ఘ చర్చలు

సీనియర్ నేతతో కలిసి భోజనం చేసి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్... సర్దార్ గౌతు లచ్చన్న తనయుడు, టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర శివాజీతో భేటీ అయ్యారు.

లోకేశ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన శివాజీకి, లోకేశ్ స్వయంగా ఎదురెళ్లి సాదర స్వాగతం పలికారు.

'టీం 11' బృందం కల్తీ మద్యం, కల్తీ నెయ్యి, బాబాయి హత్యకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారిందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు.

దేవుడిని అడ్డం పెట్టుకుని రూ.250 కోట్లు దోచుకుని, ఇప్పుడు కల్తీ నెయ్యి కేసులో క్లీన్‌చిట్ వచ్చిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

ఈ దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

## టీం 11... కల్తీకి, హత్యలకు

# బ్రాండ్ అంబాసిడర్లు

### బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న నారా లోకేశ్

### బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి

### విశాఖ ఉక్కును లాభాల్లోకి తెచ్చింది కూటమి ప్రభుత్వమే

### దేశ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వస్తున్నాయి

### బూత్ స్థాయి నుంచే పార్టీ పునర్నిర్మాణం



రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్... సర్దార్ గౌతు లచ్చన్న తనయుడు, టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర శివాజీతో భేటీ అయ్యారు. లోకేశ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన శివాజీకి, లోకేశ్ స్వయంగా ఎదురెళ్లి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలు సుదీర్ఘంగా సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా **మిగతా 2లో**

## నంది అవార్డులకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు



- నంది అవార్డులపై కీలక ప్రకటన చేసిన ఏపీ మంత్రి కందుల దుర్గేశ్
- పవన్, బాలకృష్ణ నుంచి సలహాలు తీసుకుంటామన్న మంత్రి
- రెండు, మూడు నెలల్లో అవార్డుల వేడుక ఉంటుందని వెల్లడి

సినిమా, టీవీ, నాటకరంగ కళాకారులకు ఇచ్చే నంది అవార్డులపై ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ కీలక ప్రకటన చేశారు. నంది అవార్డులకు సీఎం చంద్రబాబు ఆమోదముద్ర వేశారని... త్వరలోనే అవార్డులు ఇస్తామని తెలిపారు. రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. 2014, 2015, 2016 సంవత్సరాలకు గాను 2017లో నంది అవార్డులను అప్పటి ప్రభుత్వం (టీడీపీ) ఇచ్చిందని... ఆ తర్వాత మళ్లీ ఇవ్వలేదని దుర్గేశ్ తెలిపారు. అప్పటి నిబంధనల ప్రకారమే ఇప్పుడు కూడా **మిగతా 2లో**

## ట్రంప్ సుంకాలు: భారత్‌కు భారీ ఊరట




అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధిస్తున్న సుంకాల విషయంలో భారత్‌కు భారీ ఊరట లభించింది.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధిస్తున్న సుంకాల విషయంలో భారత్‌కు భారీ ఊరట లభించింది. రష్యా నుంచి ముడి చమురు దిగుమతుల విషయంలో నెలకొన్న వివాదానికి తెరదించుతూ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ **మిగతా 2లో**

## భారత్‌కు ఆ స్వేచ్ఛ ఉంది..

ముడి చమురు కొనుగోళ్లకు సంబంధించి ఏ సంస్థ నుంచి చమురును దిగుమతి చేసుకోవాలనే పూర్తిస్వేచ్ఛ భారత్‌కు ఉందని రష్యా ప్రకటించింది.



మాస్కో: ముడి చమురు కొనుగోళ్లకు సంబంధించి ఏ సంస్థ నుంచి చమురును దిగుమతి చేసుకోవాలనే పూర్తిస్వేచ్ఛ భారత్‌కు ఉందని రష్యా ప్రకటించింది. "మేము సైతం అంతర్జాతీయ ఇంధన నిపుణుల బాటలోనే నడుస్తున్నాం. భారత్‌కు ఒక్క రష్యాయే కాదు ఎన్నో దేశాలు **మిగతా 2లో**

## చైనా మాంజా వాడకం హత్యతో సమానం

చైనా మాంజా వాడకం మనిషిని హత్య చేయడంతో సమానం అని యూపీ సీఎం యోగి ఆధిత్యనాథ్ అన్నారు.



చైనా మాంజా వాడకం మనిషిని హత్య చేయడంతో సమానం అని యూపీ సీఎం యోగి ఆధిత్యనాథ్ అన్నారు. చైనీస్ మాంజాను పూర్తిగా నిషేధించేమని అయినప్పటికీ **మిగతా 2లో**

## పిల్లల కష్టాలు చూసి చలించిన పవన్..

# గ్రామానికి రోడ్డు మంజూరు!

### ఈ రోడ్డు మంజూరుతో విద్యార్థులు, రైతుల కష్టాలకు తెర

బురద రోడ్డుపై విద్యార్థుల ఆవేదన.. సోషల్ మీడియాలో వీడియో

వీడియో చూసి చలించిపోయిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

గజ్జలవారిపల్లికి రూ.86 లక్షలతో తక్షణమే రోడ్డు మంజూరు

కూటమి ప్రభుత్వంలో ఉదయగిరిలో రూ.55 కోట్ల రోడ్ల పనులు

కల్తీ నెయ్యి అంశంపై వీడియో పోస్ట్ చేసిన పవన్ కల్యాణ్



అమరావతి, ఫిబ్రవరి 7: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో ఉపయోగించిన నకిలీ నెయ్యి వివాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక వీడియో విడుదల చేశారు. సోషల్ మీడియా మాధ్యమం **మిగతా 2లో**

## మీ ధైర్యం దేశానికే స్ఫూర్తి



ఎంపీ సదానందన్ పై ప్రధాని మోదీ ప్రశంసల వర్షం

కృత్రిమ కాళ్లను చూపిస్తూ.. సంచలన ప్రసంగం

"మీరు పార్లమెంటుకు కొత్త కావొచ్చు, కానీ దేశం పట్ల మీకున్న నిబద్ధత, మీ జీవితకాల సేవ అసమాన్యం

పార్లమెంటు ఎగువసభలో (రాజ్య సభ) బీజేపీ నామినేటెడ్ **మిగతా 2లో**

## శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు...

# సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

### ఈ నెల 8 నుంచి 18 వరకు శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

సీఎం చంద్రబాబును ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, ఆలయ ప్రతినిధులు

భక్తులకు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం ఆదేశం

మహానంది బ్రహ్మోత్సవాలకు కూడా ముఖ్యమంత్రికి అందిన ఆహ్వానం

ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలో ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందింది.



ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలో ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి **మిగతా 2లో**

## ఇంత స్పష్టమైన ఆధారాలున్నా వైసీపీ నేతలు ఎదురుదాడి చేయడం సిగ్గుచేటు



- కల్తీ నెయ్యి వ్యవహారంపై అనిత ప్రెస్ మీట్
- గత వైసీపీ ప్రభుత్వంపై ఆరోపణలు
- హిందువుల మనోభావాలు దెబ్బతీశారంటూ ఫైర్
- గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యిలో భారీ కుంభకోణం జరిగిందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సంచలన ఆరోపణలు చేశారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యిలో భారీ కుంభకోణం జరిగిందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత **మిగతా 2లో**

చంద్రబాబుకు చిప్ సరిగ్గా ఉంటే ఇలాంటి పనులు చేయిస్తారా?

శ్రీవేంకటేశ్వరస్వామి ముందు లెంపలేసుకుని చంద్రబాబు ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

తిరుమల లడ్డూ నెయ్యిలో జంతుకొవ్వు కలవలేదని ప్రఖ్యాత ఎన్‌డీఆర్‌ఐ, ఎన్‌డీడీబీ ల్యాబ్‌లు నిర్ధారించాయి

చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలని, జంతుకొవ్వు కలవలేదని సీబీఐ చార్జ్‌షీట్‌లో తేల్చేసింది

ఆ చార్జ్‌షీట్‌లో మరో ముఖ్యమైన అంశం.. చంద్రబాబు సీఎం అయ్యాక నాణ్యత లేదని టీటీడీ 4 నెయ్యి ట్యాంకర్లను రిజెక్ట్ చేసింది

ఆ రిజెక్ట్ చేసిన ట్యాంకర్లు మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే దొడ్డిదారిన మరో పేరుతో తిరిగి వస్తే టీటీడీ ఆమోదించింది

అవే ట్యాంకర్ల నెయ్యిని లడ్డూ తయారీకి వాడారని స్వయంగా సీబీఐ వెల్లడించింది

చంద్రబాబు ప్రభుత్వం చేసిన తప్పులు, వాళ్లు చేసిన అన్యాయంపై చార్జ్‌షీట్‌లో రాసింది

## పోలీసుల సమక్షంలోనే రెండు చోట్లా దాడులు..

# విధ్వంస కాండ

### జంగిల్‌రాజ్‌పై ప్రశ్నిస్తున్నందుకే.. టీడీపీ గూండాల దాడులు

### పవిత్ర లడ్డూపై దుష్ప్రచారం ఆపి.. క్షమాపణ చెప్పాలి


### అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై దాడులు హేయం

సీబీఐ సిట్ చార్జ్‌షీట్ వేసిన తర్వాత అయినా చంద్రబాబు చేయాల్సిన పని ఏంటంటే.. శ్రీ వేంకటేశ్వరస్వామి ముందు లెంపలేసుకుని ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. కనీసం మానవత్వం ఉన్న మనిషైతే **మిగతా 2లో**

**చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్ తమ తీరు అస్సలు మార్చుకోవడం లేదు. తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందన్న కూటమి నేతల ఆరోపణల నేపథ్యంలో చంద్రబాబు వక్రబుద్ధి, అబద్ధాలపై వైవీ సుబ్బారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.**



## చంద్రబాబు, జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులే



- ఐదేళ్లు నిద్రపోయి ఇప్పుడు వైసీపీ ఉద్యమాలు చేయడమేంటని షర్మిల ప్రశ్న
- సంగమేశ్వరం బదులు ముచ్చుమర్రి వద్ద ప్రాజెక్టు కట్టడంపై అభ్యంతరం
- స్వప్రయోజనాల కోసం సీమ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపణ

ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులేనని ఏపీ కాంగ్రెస్ **మిగతా 2లో**

# బాల్య వివాహం నిర్మూలిద్దాం

ఐసిడిఎస్ వెల్దుర్తి ప్రాజెక్టు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు బాల్య వివాహం ఉన్నచట్టాలపై అవగాహన కార్యక్రమం



**వెల్దుర్తి, ఫిబ్రవరి 07, (సీమకిరణం న్యూస్):** వెల్దుర్తి పట్టణం 1వ సచివాలయం నందు శనివారం వీధుల్లో షాపులు దగ్గర బాల్య వివాహం నిర్మూలిద్దాం అని ప్రతిజ్ఞ చేయించారు. వెల్దుర్తి వీఆర్వో ఉమన్న గ్రామ ప్రజలతో మాట్లాడుతూ సచివాలయం షాపులు వీధులు గ్రామ ప్రజలు మాట్లాడుతూ పిల్లలపై శ్రద్ధ వహించాలి 18 సంవత్సరాలు పూర్తయి వరకు వివాహం చేయకూడదు వివాహం చేసిన ఎడల చట్టమైన పరమైన కఠిన శిక్షలు ఉంటాయని గ్రామ ప్రజలకు తెలియజేశారు ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతే మాకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి పట్టణం అంగనవాడి కేంద్రం వర్కర్స్, ఎం ఎస్ కె షాహినా బేగం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కే.ఈ





**పత్తికొండ టౌన్, ఫిబ్రవరి 07, (సీమకిరణం న్యూస్):** పత్తికొండ పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్లను పురస్కరించుకుని నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్--2026ను పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ ఈ నెల 07 నుండి 09 వరకు పత్తికొండలోని సొసైటీ బ్యాంక్ గ్రౌండ్ (రూరు) లో నిర్వహించబడుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణతో పాటు ఐక్యత పెరుగుతుందని తెలిపారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ టోర్నమెంట్‌లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.50,000/-, రెండవ బహుమతిగా రూ.30,000/-, మూడవ బహుమతిగా రూ.20,000/- మరియు నాల్గవ బహుమతిగా రూ.10,000/- అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, క్రీడా సంఘాల ప్రతినిధులు, యువకులు మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్

ఆసుపత్రిలో అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్



**పత్తికొండ, ఫిబ్రవరి 07, (సీమకిరణం న్యూస్) :** రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ తెలిపారు. పత్తికొండ ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో ఐదు కోట్ల 75 లక్షల రూపాయలతో నిర్మించే ఆసుపత్రి అదనపు గదులు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ అనంతరం డాక్టర్లతో సమావేశం నిర్వహించారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ ప్రభుత్వ వైద్యశాలను చాలా శుభ్రంగా ఉంచుకున్నారని డాక్టర్లను ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు, టెక్నికల్ సిబ్బంది ఎంతమంది ఉన్నారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసి మందులు సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలపై అక్కడున్న రోగులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# 15న షాషా హుస్సేనీ పీర్ బాబా గంధ మహోత్సవ వేడుకలు జయప్రదం చేయండి

దర్గా కమిటీ నిర్వాహకులు



**నెల్లూరు/ మర్రిపాడు, ఫిబ్రవరి 07, (సీమకిరణం న్యూస్):** నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం నందవరం గ్రామ సమీపాన ఖాజా కండ్రిక లో వెలసియున్న శ్రీశ్రీ హజరత్ షాషాహుస్సేనీ పీర్ బాబా వారి గంధ మహోత్సవం, కడప అమీన్ పీర్ సాహెబ్ దర్గా పీఠాధిపతి హజరత్ ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా ముహ్మద్ హుస్సేనీ ఖాదరి ఆయన ఆదేశాల మేరకు, ఈనెల 15వ తేదీ ఆదివారం రోజు నిర్వహిస్తున్నట్లు. దర్గా కమిటీ తెలిపింది, ఈ సందర్భంగా కుల మతాల అతీతంగా జరిగే గ్రంధ మహోత్సవం ఈ నెల 15వ తేదీన అనగా ఆదివారం ఉదయం 9 గంటల నుండి నందవరం ముస్లిం బజార్ నుండి బాబా వారి గంధం. మేళా తాళాల ఫకీర్ల జరుబుల నడుమ, ఉరేగింపుగా ఖాజా కండ్రిక దర్గాకు ఉదయం 11 గంటలలోగా చేరుతుందని, దర్గా ఆధ్వర్యంలో మధ్యాహ్నం భారీగా అన్నదానం కార్యక్రమం నిర్వహించబడుతుందని, అనంతరం తెలుగులో ధార్మిక ఉపన్యాస కార్యక్రమాలు జరుగుతాయని, బాబా వారి గంధ మహోత్సవ వేడుకలు సందర్భంగా ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్. మరియు నెల్లూరు మదీనా వాచ్ ఎండి షేక్ ఇంతియాజ్. వారు పాల్గొంటారు, కావున భక్తులందరూ పాల్గొని పై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దర్గా నిర్వాహక కమిటీ అధ్యక్షులు, డా, షేక్ మహబూబ్ బాషా, దర్గా కమిటీ ప్రధాన కార్యదర్శి, షేక్ నవాబ్ జానీ. దర్గా కమిటీ గౌరవ అధ్యక్షులు, షేక్ అబ్దుల్ జలీల్, వారు ఈ సందర్భంగా కోరారు.

# జీ తెలుగు ఆట కొత్త సీజన్ 7న ప్రారంభం




**నిజామాబాద్, ఫిబ్రవరి 07, (సీమకిరణం న్యూస్) :** తెలుగు ప్రేక్షకులకు ఎప్పటికప్పుడు సరికొత్త కార్యక్రమాలని అందిస్తూ వినోదం పంచుతున్న జీ తెలుగు ప్రతిభావంతులను వెలుగులోకి తీసుకురావడంలోనూ ముందుం టుంది. తెలుగు టెలివిజన్ చరిత్రలో అత్యంత ఆదరణ పొందిన డాన్స్ రియాలిటీ షో జీ తెలుగు 'ఆట'. ఈ కార్యక్రమంతో ఎందరో ప్రతిభావంతులైన డాన్సర్లను వెలుగులోకి తీసు కొచ్చిన జీ తెలుగుఆట సరికొత్త సీజన్ తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. బుల్లితెర పాపులర్డాన్స్ షో 'ఆట' సరికొత్త సీజన్ ఈ నెల 7న ప్రారంభం కానుంది. , ప్రతి శని, ఆదివారాల్లో రాత్రి 9గంటలకు, మీ జీ తెలుగు లో.. ఈ నెల 5 నుంచి ప్రతి గురు, శుక్రవారాల్లో కొత్త ఎపిసోడ్స్ టీవీ కంటే 48 గంటల ముందే మన జీ5లో! ఎందరో ప్రతిభావంతులను వెండి తెరకు పరిచయం చేసిన ఆట సరికొత్త సీజన్ కు ఎనర్జిటిక్ యాంకర్ సుధీర్ వాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఆట టైటిల్ కోసం నలుగురు మెంటర్స్ కావ్య, విష్ణుప్రియ, వంశీ, సమీరా భర ద్వాజ్ మార్గదర్శకత్వంలో 16 మంది ప్రతిభావంతులు పోటీ పడనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటి రాధికాశరత్ కుమార్, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్, మెగాడాటర్ నిహారికా కొణిదెల న్యాయనిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. ఆటసరికొత్త సీజన్ ప్రారంభ ఎపిసోడ్ నందు అద్భుతమైన ప్రదర్శనలతో కంటెస్టెంట్స్ పోటీ పడనున్నారు. ఇటీవల బ్లాక్ భాస్టర్ హిట్ సాంగ్స్ 'సూసేకి అగ్గిపుల్ల', 'చుట్టమల్లే', 'గిర గిర గిర'వంటి పాటలకు అద్భుతమైన కొరియోగ్రఫీతో కంటెస్టెంట్లు, మెంటర్లు డాన్స్ చేసి అలరించనున్నారు.

# రిజిస్ట్రేషన్ శాఖకు మంచి పేరు తీసుకురండి

ప్రజలతో మంచి సేవలు అందించండి

డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు

కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి




**కర్నూలు ప్రతినిధి , ఫిబ్రవరి 07, (సీమకిరణం న్యూస్) :** ప్రజలకు మంచి సేవలు అందించి రిజిస్ట్రేషన్ శాఖ కు మంచి పేరు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ నుండి జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులతో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి ప్రజల్లో మంచి అభిప్రాయం లేదని ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ ద్వారా తెలుస్తోందన్నారు. రిజిస్ట్రేషన్ డిజిటల్ విధానంలో ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ సౌకర్యం ద్వారా చేసుకోవచ్చని ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..డాక్యుమెంట్ రైటర్స్ దగ్గర కానీ మధ్యవర్తుల దగ్గరకు కానీ వెళ్ళకుండా వారికి రిజిస్ట్రేషన్ సౌకర్యం స్లాట్ బుకింగ్ ద్వారా పది నిమిషాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుందని ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలు ఇతరుల చేతిలో మోసపోకుండా , అధిక మొత్తంలో డబ్బులు చెల్లించకుండా రిజిస్ట్రేషన్ చార్జెస్ ను నోటీసు బోర్డులో ఉంచి వారికి పూర్తి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కోసిగి , ఆస్పరి , నందవరం , మంత్రాలయం తదితర మండలాలలో సేవలు సరిగా లేవని, అనధికారికంగా డబ్బులు తీసుకుంటున్నారని ఫిర్యాదులు ఉన్నాయని, ఇప్పటినుండి ఇలాంటి ఫిర్యాదులు వస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో విఆర్వోలు , విలేజ్ సెక్రటరీలను సస్పెండ్ చేయడం జరిగిందని, కావున ప్రజలతో మర్యాదగా వ్యవహరించి వారి దగ్గర నుండి డబ్బులు తీసుకోకుండా రిజిస్ట్రేషన్ సేవలు అందించి జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖలో జరిగే గిఫ్ట్ డీడ్, పార్టిషన్, ట్రాన్స్ఫర్, మార్టుగేజ్ తదితర రిజిస్ట్రేషన్ ప్రక్రియల గురించి చిన్న వీడియోలను తయారుచేసి సోషల్ మీడియాలో ప్రచారం చేసేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పాంప్లెట్లు తయారు చేసి అన్ని ప్రదేశాల లో పిజిఆర్ఎస్ లు జరుగుతున్న సమయాల్లో ప్రజలకు అందించాలన్నారు. ప్రతి పది రోజులకు ఒకసారి రిజిస్ట్రేషన్ సేవల గురించి స్థానిక దినపత్రికలలో వచ్చేలాగా ప్రెస్ నోట్ లు ఇవ్వాలని , రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు రిజిస్ట్రేషన్ పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పది రోజులకు ఒక సారి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ లు చేసి సేవలు బాగా అందించే చర్యలు తీసుకోవాలని డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ను ఆదేశించారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఏవైనా సాంకేతిక సమస్యల ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని, వాటిని విజయవాడ కమీషనరేట్ కు తెలిపి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ భార్గవ్, జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే సహించం

ప్యాపిలి మండల బిజెపి అధ్యక్షులు

కెబి. దామోదర్ నాయుడు







**ప్యాపిలి ఫిబ్రవరి 07 (సీమ కిరణం న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం చంద్రపల్లె ప్రాథమిక పాఠశాల,హుసేనాపురం పాఠశాలలో ప్యాపిలి మండల బిజెపి అధ్యక్షులు కెబి. దామోదర్ నాయుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేయడం జరిగిందని మధ్యాహ్న భోజనం నిర్వాహకులు బాధ్యతతో నాణ్యమైన భోజనాన్ని అందించడాన్ని అభినందిస్తున్నానన్నారు. ఇకపై మండలం లో వారంలో రెండు రోజులు ఏదో ఒక పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు చేస్తామని నాణ్యత లోపిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా చేస్తామన్నారు.

# గుర్తు తెలియని మృతి దేహానికి అంత్యక్రియలు




**డోన్ టౌన్, ఫిబ్రవరి 07,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణ రైల్వేటేషన్ సమీపంలో ఒక యాచకురాలు చనిపోయి ఉంది అని సమాచారం ఇచ్చారు ఆమెకు సంబంధించిన వివరాలు ఏమీ తెలియకపోవడం తో డోన్ పట్టణ పోలీసు వారు ద్రోణాచలం సేవా సమితి వారికి సమాచారం ఇచ్చారు వయస్సు (55) అనాధ అమ్మ కి చనిపోయిన ఆమెకు సాంప్రదాయ పద్ధతిలో డోన్ హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగినది ఈ పుణ్య కార్యక్రమమునకు అయిన ఖర్చు మొత్తం హైదరాబాద్ కు చెందిన డోన్ వాస్తవ్యులు, ప్రస్తుతం హైదరాబాద్ లొ నివాసం ఉంటున్నా. రేవన్ గౌడ్ . (అడ్వొకేట్) అంత్యక్రియలకు అయిన ఖర్చు భరించారు. ఈ కార్యక్రమం లో ద్రోణాచలం సేవా సైనికులు ఆత్మబంధు టీం సభ్యులు గురుస్వామి, ఏసి సుధాకర్, నారాయణ. పాల్గొన్నారు మరియు డోన్ పట్టణ పోలీస్ వారుకృష్ణయాదవ్ ,రామాంజినేయులు పాల్గొన్నారు.

# గుమ్మకొండ గ్రామంలో టెంకాయల చోరీ









**డోన్ టౌన్, ఫిబ్రవరి 07,(సీమ కిరణం న్యూస్):** మండలం లోని గుమ్మకొండ గ్రామ రైతు పొలాలలో గత నెల రోజుల నుంచి రాత్రి సమయాలలో అదే గ్రామానికి చెందిన కొందరు దుండగులు టెంకాయల చోరీ కి పాల్పడుతున్నారు. బొమ్మిరెడ్డి మోహన్ రెడ్డి రైతు పొలంలో టెంకాయలను కొందరు వ్యక్తులు కలిసి చోరీకి పాల్పడుతున్న సమయంలో రైతు కేకలు వేయడంతో దుండగులు పారిపోయారు.పొలం యజమాని ఈరోజు డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయడంతో ఎస్సై మమత వెంటనే స్పందిస్తూ గ్రామంలోకి వెళ్లి విచారణ చచేపట్టారు .విచారణ చేపట్టిన సమయంలో అదే గ్రామానికి చెందిన కొంతమంది రైతులు మంగలి పెద్ద గిడ్డయ్య, పిచ్చిగుంట్ల వెంకటరమణ, పిచ్చిగుంట్ల శ్రీనివాసులు, పిచ్చిగుంట్ల వెంకటేశు, కర్లకుంట గ్రామానికి చెందిన రైతులకు చెందిన టెంకాయలను కూడా దొంగిలించినట్లు తెలిపారు. దీనిపై ఎస్సై మమత విచారణలో ముగ్గురిని గుర్తించినట్లు తెలిపారు. ఇంకా ఎవరెవరు చోరీలకు పాల్పడుతున్నారో వారిని కూడా గుర్తించి త్వరలో అరెస్టు చేసి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరిగినా డైరెక్ట్ గా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని రైతులకు తెలిపారు. ఈ విచారణలో ఏఎస్ఐ గోపాల్, హెడ్ కానిస్టేబుల్ భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి--అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**పత్తికొండ, ఫిబ్రవరి 07, (సీమకిరణం న్యూస్):** పత్తికొండలో శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి తిరుణాల సందర్భంగా తేరు బజార్‌లోని ఆలయంలో స్వామి--అమ్మవార్లకు పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథం వద్ద కొబ్బరికాయ కొట్టి సంప్రదాయబద్ధంగా పూజలు చేసి, ప్రజలందరికీ స్వామివారి ఆశీస్సులు కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ , మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, వైస్ సర్పంచ్, ఎంపీపీ, పత్తికొండ, తుగ్గలి, మద్దికేర మండలాల కన్వీనర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు,రాష్ట్ర కమిటీ నాయకులు, మైనారిటీ నాయకులు, పత్తికొండ పట్టణం వార్డు మెంబర్లు, అనుబంధ సంఘాల తాలుకా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించలి

సీఐ వెంకట రామిరెడ్డి ఎస్సై నాగార్జున



**ప్యాపిలి ఫిబ్రవరి 07 (సీమ కిరణం న్యూస్) :** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలనీ సీఐ వెంకట రామిరెడ్డి ఎస్సై నాగార్జున పేర్కొన్నారు. పట్టణం లోని స్థానిక కస్తూరిభా గాంధీ బాలికల గురుకుల పాఠశాల సిఐ వెంకట రామి రెడ్డి , ఎస్ఐ నాగార్జున శనివారం సందర్శించారు . ఈ సందర్భంగా విద్యార్థినీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువును భారం (కష్టం)గా కాకుండా, ఇష్టంతో చదివితేనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు మరియు ఉన్నత లక్ష్యాలను సాధించగలరు. తల్లిదండ్రుల కష్టాలను, వారి ఆశలను గుర్తుచేసుకుంటూ, ఆసక్తితో చదవడం వల్ల జ్ఞానం పెరుగుతుంది మరియు సమాజంలో మంచి ప్రయోజకులుగా ఎదుగుతారు. ఇష్టపడి చదవడంపైనే ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.అనంతరం డీ పి ఎం ఓ రామచంద్ర రెడ్డి స్పర్శ కుష్ఠ అవర్నెస్ కార్యక్రమం పైన అవగాహనా కల్పిస్తూ శరీరం పైన స్పర్శ లేని మచ్చలు, పొడలు, కను రెప్పలు పై వెంటుకలు రాలుంటే, జోములు ఉంటే ఆశ కానీ వైద్య సిబ్బంది కలసి పరీక్ష చేయించు కొని నిర్ధారణ అయితే ఎం డీ టీ మందులు వాడితే పూర్తి గా నయం అవుతుంది అన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి రాఘవేంద్ర గౌడు బాల్యవివాహాలు ఆపలంటే చదువు కొనసాగాలని, సరియైన వివాహ వయసు అమ్మాయికి 18,అబ్బాయి కి 21 సంవత్సరాల వయసు పూర్తి అయితనే వివాహం చేసుకోవాలి అని,కాన్సర్, క్షయ, సీజినల్ వ్యాదుల పైన, ఋతుక్రమం పరిశుభ్రత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పైన అవగాహనా కల్పించడం జరిగింది.కార్యక్రమం లో ఏ ఎస్ ఐ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్ ప్రియాంక, జయలక్ష్మి, అధ్యాపకులు, ఆశ కార్యకర్త రమాదేవి పాల్గొన్నారు



# రాష్ట్రస్థాయి హోం కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

ఎస్ఐ నాగార్జున







**ప్యాపిలి ఫిబ్రవరి 07 (సీమ కిరణం న్యూస్):** పట్టణంలో వెంకట్ రెడ్డి తిరునాళ్ల సందర్భంగా రాష్ట్రస్థాయి హోం కబడ్డీ టోర్నమెంట్ ను ఏర్పాటు చేయడమైందని , ఈ టోర్నమెంట్లో 30 జట్లు పాల్గొన్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్ మధు నాయుడు తెలిపారు. కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎస్సై నాగార్జున, ఖాజా పీర్, కొంగన పల్లె మధు, గొల్ల రామమోహన్ యాదవ్, కిస్టీ పాడు చంద్ర హాజరై,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఎస్ఐ నాగార్జున మాట్లాడుతూ**

ఇలాంటి క్రీడా పోటీల నిర్వహణ వల్ల యువకుల మధ్య స్నేహబంధం పెరగడంతో పాటు ఆటల పట్ల పట్టుదల పెరుగుతోందని అన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు తీయాలని,భవిష్యత్తులో ఇలాంటి రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి ప్యాపిలి మండలానికి మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు.విద్యతో పాటు క్రీడ నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలి అని కోరారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే,ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదు, గెలిచాము అని గర్వపడవద్దు అని అన్నారు. స్నేహపూర్వకంగా క్రీడలను ఆడి, ఓడిపోయినా ఓటమి విజయానికి నాందిగా భావించాలని పేర్కొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రనకు స్కానింగ్ సెంటర్స్ లో తనిఖీలు చేపట్టాలి

స్కానింగ్ సెంటర్స్ యాజమాన్యం పిసిపిఎన్డిటి నిబంధనలు అనుసరించాలి

నిబంధనలు పాటించకుంటే చర్యలు

జిల్లా కలెక్టర్ డా " వి వినోద్ కుమార్



**బ ా ప ్ ట ్ల , ఫిబ్రవరి:07,(సీమకిరణం న్యూస్) :** లింగ నిర్ధారణ ప ్ రీ క ్ ్ష ల న ు నియంత్రించడానికి స్కానింగ్ సెంటర్లను వైద్యాధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. లింగ నిర్ధారణ నియంత్రణ జిల్లా స్థాయి కమిటీ సభ్యుల సమావేశం శనివారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. నూతనంగా స్కానింగ్ సెంటర్ ల ఏర్పాటు, ఆధునికరించిన స్కానింగ్ సెంటర్లకు అనుమతులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పి సి పి ఎన్ డి టి చట్ట ప్రకారము లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని అన్ని స్కాన్ సెంటర్లను క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి స్కాన్ సెంటర్ యాజమాన్యం తప్పనిసరిగా పి సి పి ఎన్ డి టి నిబంధనలు అనుసరించాలన్నారు. ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.విజయమ్మ , జిల్లా అదనపు వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సోమలనాయక్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పద్మావతి, డాక్టర్ మనోజ్, డాక్టర్ లలిత రాజేశ్వరి, డాక్టర్ మౌనిక, డాక్టర్ బ్రహ్మం, డ్రగ్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ డెమో బి మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.


# భక్తుల కోలాహలం నడుమ రథోత్సవ వేడుకలు




శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవంను

ప్రారంభించిన

ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్







**పత్తికొండ, ఫిబ్రవరి 07, (సీమకిరణం న్యూస్):** పత్తికొండ పట్టణంలో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవంను ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ప్రారంభించారు. శనివారం ఉదయం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ కి ఆలయ కమిటీ నిర్వాహకులు స్వాగతం పలికారు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేకి పూలమాల శాలువాతో సత్కరించారు. సాయంకాలం రథోత్సవానికి ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ ,సర్పంచ్ కొమ్ము దీపిక కొబ్బరికాయ కొట్టి రథోత్సవం ప్రారంభించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ వేడుకలను తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తేరుబజార్‌కు చేరుకున్నారు. అశేష జనవాహిని మధ్య పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి వేడుక వైభవంగా సాగింది. రథం ముందుకు సాగుతుండగా భక్తులు రథంపై పూల వర్షం కురిపించారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులుదీరారు. ఈ కార్యక్రమంలో సాంబశివారెడ్డి, సురేష్ కుమార్, ప్రమోద్ కుమార్ రెడ్డి, ఎమ్మార్వో, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ కమిటీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రతో పారిశుధ్యం మెరుగు



చెత్తకు బదులు కూరగాయలు, నిత్యావసర వస్తువులు

సరికొత్త వస్తు మార్పిడి పథకానికి చంద్రబాబు శ్రీకారం

పారిశుధ్య కార్మికులకు రిక్షాలు పంపిణీ

స్వయంగా రిక్షా తొక్కి అందరిని ఆకర్శించిన

ఎమ్మెల్యే కొండయ్య





**చీరాల,ఫిబ్రవరి:07,(సీమకిరణం న్యూస్) :** పారిశుధ్యాన్ని మెరుగుపర్చి గ్రామాల్లో కొత్త వెలుగులు నింపడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శారద్యంలోని కూటమి ప్రభుత్వం సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టింది,గ్రామాల్లో చెత్తను సేకరించి దానిని సేంద్రియ ఎరువుగా ఉపయోగిస్తూ సంపాదనను సృష్టించటమే కాకుండా ఇళ్ల నుంచి సేకరించి న చెత్తకు బదులు గృహ యజమానులకు పప్పులు, కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందించే సరికొత్త వస్తుమార్పిడి విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు, చీరాలనియోజకవర్గం పరిధిలోని వేటపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు స్థానిక ఎమ్మెల్యే కొండయ్య రిక్షాలు పంపిణీ చేశారు.కార్మికులకు రిక్షాలు పంపిణీ సమయంలో తానే స్వయంగా రిక్షా తొక్కి అందరిని ఆశ్చర్యపరిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో స్వచ్ఛరథాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్ల నుంచి చెత్తను సేకరించి, దానికి బదులుగా కూరగాయలు, పప్పులు వంటి నిత్యావసర వస్తువులను పంపిణీ చేసే సరికొత్త వస్తుమార్పిడి పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని, గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుద్ధ్యాన్ని పెంచడం, సేకరించిన తడి చెత్తతో సేంద్రియ ఎరువులను తయారు చేసి పంచాయతీలకు ఆదాయాన్ని సమకూర్చడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని, కూటమి ప్రభుత్వంలో పట్టణాలతో పోటీగా గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, ఎంపీడీవో ,ఎమ్మార్వో, ఇతర అధికారులు,టీడీపీ నాయకులు, పాపాయి పాలెం మాజీ సర్పంచ్ పులి వెంకటేశ్వర్లు, వేటపాలెం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి పద్ధతిని అనుసరించాలి

శాస్త్రవేత్త డాక్టర్ కె. రాఘవేంద్ర

రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి -- మిరప, వేరుశనగ పంటలపై అవగాహన కార్యక్రమం





**వెల్దుర్తి , ఫిబ్రవరి 07, (సీమకిరణం న్యూస్) (రిపోర్టర్ : యస్.నూర్ భాష) :**

వెల్దుర్తి మండలం రామళ్లకోట గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి ఆర్. అక్బర్ భాషా ముఖ్య పాత్ర పోషిస్తూ రైతులకు పలు కీలక సూచనలు అందించారు. ఈ సందర్భంగా కేవీకే, బనవాసి కార్యక్రమ సమన్వయకర్త మరియు శాస్త్రవేత్త డాక్టర్ కె. రాఘవేంద్ర మిరప పంట సాగులో రైతులు ఎదుర్కొంటున్న రసం పీల్చే పురుగులు, వైరస్ తెగుళ్ల నియంత్రణపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మిరప పంటను అనువైన సమయంలోనే నాటాలని, అధిక ఉష్ణోగ్రతల సమయంలో సాగు చేయవద్దని సూచించారు. అలాగే పంట కోత పూర్తైన తరువాత ప్రతి రైతు లోతు దుక్కులు చేయడం అవసరమని తెలిపారు. వేరుశనగ పంటకు పూత దశలో ఎకరానికి 200 కిలోల చొప్పున జిప్సం వాడాలని సూచించారు. జిప్సం వాడడం వల్ల గింజలో నూనె శాతం పెరిగి దిగుబడి గణనీయంగా పెరుగుతుందని వివరించారు. రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి పద్ధతిని అనుసరించాలని సూచించారు. సమగ్ర సస్యరక్షణ చర్యల్లో భాగంగా లింగాకర్షణ బుట్టలు, జిగురు అట్టలు, వేప నూనె పిచికారీ వంటి పద్ధతులను పాటించడం ద్వారా చీడపీడలను నియంత్రించవచ్చని తెలిపారు. ఉద్యాన పంటలైన మిరప, అరటి పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా వివరణ ఇచ్చారు. ఉద్యానవనాధికారి నరేష్ కుమార్ రెడ్డి పూలు, పండ్లు, కూరగాయల పంటలకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలను రైతులకు తెలియజేశారు. వ్యవసాయ శాఖ ద్వారా ఎఫ్ఎంఎస్ పథకం కింద ఉచితంగా పంపిణీ చేసిన వేరుశనగ విశిష్ట రకం (టీ సీ జీ యస్--1694) పంట పొలాలను పరిశీలించగా, రైతులు దిగుబడి ఆశాజనకంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో మండల వ్యవసాయ అధికారి ఆర్. అక్బర్ భాషా ముందుండి సమన్వయం చేసి రైతులకు ఉపయోగకరమైన మార్గదర్శకత్వం అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. రాఘవేంద్ర శాస్త్రవేత్త, కేవీకే బనవాసి ఆర్. అక్బర్ భాషా మండల వ్యవసాయ అధికారి, వెల్దుర్తి నరేష్ కుమార్ రెడ్డి ఉద్యానవనాధికారి, వెల్దుర్తి వ్యవసాయ విస్తరణ అధికారులు అజయ్ భార్గవ్, సంధ్యా రాణి, ఉదయ్ రైతు సేవా కేంద్రం సిబ్బంది తనూజ మరియు రైతులు పాల్గొన్నారు.

# మస్తానయ్య స్వామి దర్గాను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ





ప్రజలందరూ సుఖశాంతులతో ప్రశాంతంగా ఉండాలి :

మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**పత్తికొండ /తుగ్గలి, ఫిబ్రవరి 07, (సీమకిరణం న్యూస్):** తుగ్గలి మండలం పరిధిలోని ముక్కెళ్ల గ్రామంలో శనివారం జరిగిన మస్తానయ్య స్వామి ఉరుసు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మస్తానయ్య స్వామి దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజవర్గంలోనే ప్రజలందరూ సుఖశాంతులతో ప్రశాంతంగా ఉండాలని స్వామికి పూజలు చేసినట్లు తెలిపారు. పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవితో పాటు గ్రామ ప్రజలు దర్గాను దర్శించుకుని తమ మొక్కలు తీర్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గారి వెంట జిల్లా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్, పత్తికొండ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణ్ రెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు అట్లా గోపాల్ రెడ్డి, స్థానిక వైసిపి నాయకులు బండపల్లి చంద్రన్న, గిడ్డయ్య ,బండపల్లి వెంకటేష్, గోవర్ధన్ రెడ్డి, రంగుడు, లక్ష్మణస్వామి, చిరంజీవి,మునెప్ప, డిష్ సూరి, చంద్రశేఖర్ యాదవ్, గుడుంబాటి రామానాయుడు, రాజు, రాజశేఖర్, తదితరుల పాల్గొన్నారు.

# మీకు నేనున్నాను ఏ సమస్య వచ్చిననాతో చెప్పండి



కష్టపడి చదవండి ధైర్యం గా ఉండండి అండగా ఉంటా

కరోనాలో తల్లితండ్రులను కోల్పోయిన చిన్నారులకు కలెక్టర్ ఆపన్న హస్తం

హైబ్రేడ్ విధానం లో చిన్నారులతో ముఖముఖి ధైర్యం చెప్పిన కలెక్టర్

జిల్లా కలెక్టర్ డా "వి వినోద్ కుమార్

**బాపట్ల, ఫిబ్రవరి:07,(సీమకిరణం న్యూస్) :** మీకు నేనున్నాను ఏ సమస్య వచ్చినా నాతో చెప్పండి అన్ని పరిష్కరిస్తాను, మీకు అవసరమైనవన్నీ సమకూర్చే బాధ్యత నాది అంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ భరోసా ఇచ్చారు. కరోనా వల్ల తల్లిదండ్రులను కోల్పోయి పీఎం కేర్ పథకం లబ్ధిదారులైన ఆరుగురు అనాధ పిల్లలతో హైబ్రిడ్ మోడ్ లో కలెక్టర్ శనివారం ముఖాముఖిగా మాట్లాడారు, మీ చదువుకు ఏది అవసరమో, వాటన్నిటిపై సంక్షిప్త పరిచయ వివరాలను సిద్ధం చేసి ఇస్తే బాపట్ల సేవా సేతు ద్వారా మీకు సమకూరుస్తానని కలెక్టర్ చెప్పారు. జిల్లా ఈ వార్తకు ఫోటోలు ఎక్కడ

# విద్యాంజలి 2.0. పాఠశాలలకు సహకారం

మండల విద్యాధికారులు

మహేశ్వర్ రెడ్డి

వెంకటేశ్వర నాయక్



**ప్యాపిలి ఫిబ్రవరి 07 (సీమ కిరణం న్యూస్) :** పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరం అని మండల విద్యాధికారులు మహేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర నాయక్ తెలియజేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి 2.0 పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ విద్యాంజలి. 2.0 లో సమావేశంలో భాగంగా ప్రతి పాఠశాలకు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వంతో పాటు దాతలు సహకారం కూడా అవసరం అని పేర్కొనరు . ఇందులో వాలంటీర్లు, ఎన్జీవోలు, ఎన్ఆర్ఐలు యొక్క సహకారం చాలా అవసరమని,మీ గ్రామ పరిధిలోని విద్యావేత్తలు మరియు మేధావులు చాలామంది ఉంటారు వారికి విద్యాంజలి 2.0 పట్ల అవగాహన కలిగించి పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారి వెంకటేశ్వర నాయక్ అవగాహన కలిగించరు. అదేవిధంగా విద్యార్థులకు నైపుణ్యాలను మెరుగుపరచవాలని జి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో భాగంగా అందరి విద్యార్థుల ప్రగతిని వెలికి తీయాలని మండల విద్యాధికారి మహేశ్వర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి చెప్పడం జరిగింది, మరియు వివిధ రకాల విద్యా కార్యక్రమాల గురించి ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొనరు.

# ఎవో మల్లికార్జున్ సంక్షేమ వసతి గృహానికి 10 ర్యాక్స్, 10 ఫ్యాన్లు వితరణ

ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలకు సేవా సేతు తో భరోసా

కలెక్టరేట్ ఏవో మల్లికార్జున్ ను అభినందించిన జిల్లా కలెక్టర్ డా " వినోద్ కుమార్



**బాపట్ల, (రేపల్లే). ఫిబ్రవరి:07,(సీమకిరణం న్యూస్) :** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు బాపట్ల సేవా సేతు భరోసా కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. రేపల్లెలోని బిసి బాలికల కళాశాల వసతి గృహానికి కలెక్టరేట్ ఏవో మల్లికార్జున్ విరాళంగా ఇచ్చిన 10ర్యాక్ లు, 10 ఫ్యాన్ లను కలెక్టర్ పరిశీలించారు. వాటిని కలెక్టర్ చేతుల మీదుగా బీసీ సంక్షేమ శాఖ అధికారికి శనివారం అందజేశారు. బాపట్ల సేవా సేతు ద్వారా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ అన్నారు. రెవిన్యూలో ఉప తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన దేవిశెట్టి మస్తానయ్య జ్ఞాపకార్థం ఆయన తనయుడు కలెక్టరేట్ ఏవో మల్లికార్జున్ తన విరాళాలను విద్యార్థినీలకు వినియోగించడం అభినందనీయమన్నారు. రేపల్లె లోని బిసి బాలికల కళాశాల వసతి గృహంలోని విద్యార్థినీల కొరకు రూ.50 వేలు విలువచేసే సామగ్రి ఇవ్వడం సంతోషదాయకమన్నారు. వాటికి సంబంధించిన బిల్లులను అందజేశారు. ప్రజలు చాలామంది తమ దాతృత్వాన్ని విరాళాల ద్వారా చాటుకుంటున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి గంగాధర్ గౌడ్, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిని శివలీల, కలెక్టరేట్ ఏవో మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# వేల్పుల గుంటలో నేడు మంత్రి ' ఆనం ' పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన టిడిపి నేతలు



**నెల్లూరు, ఆత్మకూరు ఏఎస్ పేట ఫిబ్రవరి 07(సీమ కిరణం న్యూస్) :** ఏఎస్ పేట మండలంలోని వేల్పుల గుంట గ్రామంలో ఆదివారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు మండల టిడిపి నేతలు తెలిపారు ఈ మేరకు రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు మండల టిడిపి ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు ఏలూరు మాల్యాద్రి నాయుడు గ్రామ నాయకులతో కలసి ఏర్పాట్లపై పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేతులమీదుగా రైతులకు మీ భూమి మీ హక్కు ద్వారా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు అలాగే గ్రామంలో 11 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ల కు ప్రారంభోత్సవ కార్యక్రమం అలాగే నూతన సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన జేజేఎం నిధులతో నిర్మించనున్న రక్షిత మంచినీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు అలాగే గ్రామంలోని ఎస్సీ కాలనీలో శ్రీవాణి నిధులతో నూతనంగా నిర్వహించనున్న శ్రీ వినాయక స్వామి దేవస్థానం కోసం భూమి పూజ కార్యక్రమంలో మంత్రి ఆనం పాల్గొన్నట్లు తెలిపారు కావున మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి నేతలు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంగయ్య జనార్ధన్ గ్రామస్తులు పాల్గొన్నారు

# జెండర్ రిసోర్స్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య

స్వయం సహాయక సంఘాలకు 2 కోట్లు శ్రీనిధి చెక్కు అందచేత



**చీరాల, ఫిబ్రవరి: 07,( సీమకిరణం న్యూస్) :** మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ఆర్థిక అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు శారద్యంలోని కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వలంభనకు పెద్దపీట వేస్తూ ఆర్థిక రుణాలు అందచేస్తుందని తెలిపారు. బాపట్ల జిల్లా చీరాల పట్టణ పరిధిలోని పేరాల కోర్ట్ రోడ్డు నందు చీరాల మండల జెండర్ రిసోర్స్ సెంటర్ ను స్థానిక శాసనసభ్యులు కొండయ్య ప్రారంభించారు. అనంతరం శ్రీనిధి మరియు ఉన్నతి రుణాలు 52 స్వయం సహకార సంఘాలు కు రెండు కోట్ల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే మహిళా సాధికారత సాధించినట్లు అవుతుందని, కూటమి ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో పెద్ద పీట వేస్తుందని అన్నారు.ఈ జండర్ రిసోర్స్ సెంటర్ ద్వారా బాల్య వివాహాలు అరికట్టడం, మహిళలు సమాన పనికి సమానవేతనం అందేటట్లు చూడటం,స్త్రీలు ఆర్థికంగా, సామజికంగా, రాజకీయం గా సాధికారత పొందే విధంగా కృషి చేయాలని, పురుషులతో సమానంగా మహిళలు సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు దోగుపర్తి సురేష్, మెప్మా అధికారులు , కూటమి నాయకులు, స్వయం సహాయక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com